క్లుప్తంగా

సాహితీ రంగంలో కృషికి గుర్తింపు



పెద్దవంగర: హైదరాబాద్‌లోని బిర్లా మందిరం భాస్కర ఆడిటోరియంలో ఈనెల 28న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న కవి సమ్మేళనంలో మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా సేవలందిస్తున్న మద్దెల సుధాకర్ గౌడ్‌కు 'సేవారత్న' పురస్కారం ప్రదానం చేయనున్నారు. మంగళవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుధాకర్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు మురళి గౌడ్, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత

తొర్రూరు రూరల్: మండలంలోని కంఠాయాపాలెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి భార్యకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా మంగళవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నియమాక పత్రాన్ని అందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.

దాతలు సహకరించాలి



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి అన్నివిధాలుగా సహకరించాలని డీఈఓ దక్షిణామూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని హనుమంతుని గూడెం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుడు తోడెటి వెన్న తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్ట్‌లను డీఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీజీఈ మందుల శ్రీరాములు, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, లచ్చిరాం, హెచ్‌ఎంలు ఆరుద్ర వెంకటేశ్వర్లు, హల్యానాయక్, మైస శ్రీనివాస్, బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

తోడ్పాటునందిస్తాం..



కురవి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం గుండ్రాతిమడుగు(విలే) జెడ్పీ హైస్కూల్‌కు మార్చ్‌ఫాస్ట్ పరికరాలను అదే గ్రామానికి చెందిన బండి అనిల్‌రెడ్డి కుమారుడు బండి రోహిత్‌రెడ్డి జ్ఞాపకార్థం బహుకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.భద్రు, మాజీ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, రాజోలు హెచ్‌ఎం రఘువేందర్, గ్రామ పెద్దలు అనిల్ రెడ్డి, జాఫర్‌ఖాన్, వీరారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ఉట్ల ఉత్సవం



మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని శ్రీవేణు గోపాల స్వామివారి దేవాలయం వద్ద ఉట్లు కొట్టే ఉత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. యాదవ కుల సంఘం సభ్యులు, యాదవ యువకులు ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించి బహుమతులు గెలుచుకున్నారు.

టౌన్ ఎస్సైపై ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ టౌన్ ఎస్సై ప్రశాంత్‌పై పట్టణంలోని ఈద్గా బజారుకు చెందిన అహ్మద్ ఖాన్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. క్రిమినల్ కేసులను సివిల్ కేసులంటూ టౌన్ ఎస్సై ప్రశాంత్ దౌర్జన్యకారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సివిల్ కేసులను క్రిమినల్ కేసులంటూ అమాయకులను వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

జయప్రదం చేయండి



నెహ్రూసెంటర్: ఈ నెల 24వ తేదీన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రెవల్యూషనరీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్.కె. మధార్, బండపల్లి వెంకటేశ్వర్లు, కన్నంతారెడ్డి భాస్కర్‌రెడ్డి, జాటోత్ భిక్షపతి, హెచ్.యాకయ్య, కవిత, సట్ల యాకయ్య, సుమన్, గణేష్, వీరన్న పాల్గొన్నారు.

నిద్రావస్థలో నిఘా నేత్రాలు

● మండల కేంద్రంలో పనిచేయని సీసీ కెమెరాలు



మండల కేంద్రంలో పని చేయని సీసీ కెమెరా

చిన్నగూడూరు: ప్రస్తుత కంప్యూటర్ యుగంలో నేర నియంత్రణ, శాంతిభద్రత పరిరక్షించడంలో నిఘా నేత్రాలు(సీసీ కెమెరాలు) ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసులు సులభంగా ఛేదిస్తున్నారు. ఒక్కో నిఘా నేత్రం వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తాయి. అటువంటి నిఘా నేత్రాలు పని చేయక అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నిర్వహణ లేకపోవడం, కోతుల బెడదతో తీగలు తెగి సీసీ కెమెరాలు పని చేయక నేల చూపులు చూస్తున్నాయి. ఇదే అదునుగా భావించి కొంతమంది దుండగులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఇంటికి తాళం వేసిన ఓ ఇంట్లో దొంగలు పడి ఇత్తడి సామాగ్రిని ఎత్తుకెళ్లారు. అంతేగాకుండా మండల కేంద్రంలోని ఓ రైతుకు చెందిన రెండు వ్యవసాయ మోటార్లు(సుమారు రూ. 60వేలు) దొంగలు ఎత్తుకెళ్లారు. వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, పోలీసులు స్పందించి సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సీసీ కెమెరాలను మెరుగుపరుస్తాం..



మండలంలోని సీసీ కెమెరాలు పని చేయడం లేదు. సీసీ కెమెరా టెక్నీషియన్‌తో మాట్లాడాం. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన సీసీ కెమెరాల మరమ్మతులకు దాదాపు రూ.50వేలు ఖర్చు అవుతుందన్నారు. మండల ప్రజలు, దాతల సహకారంతో మండల వ్యాప్తంగా ఉన్న సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి పని చేసేలా చూస్తాం. దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉంచాం.

– ప్రవీణ్‌కుమార్, ఎస్సై, చిన్నగూడూరు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కురవి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



కేసముద్రం: కల్వల జెడ్పీ హైస్కూల్‌లో ఓ3 ఆకృతిలో విద్యార్థులు



మహబూబాబాద్ అర్బన్: బాలికల పాఠశాలలో..

కేసముద్రం: ప్రపంచ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని కల్వల జెడ్పీహైస్కూల్‌లో ఓజోన్ (ఓ3) ఆకారంలో విద్యార్థులు కూర్చొని ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బండారు నరేందర్, పీఈటీ కొప్పుల శంకర్, ఉపాధ్యాయులు యాకాంబ్రం, సత్యనారాయణ, సదానందం, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కురవి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మోద్గులగూడెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.సత్యనారాయణచారి అన్నారు. మంగళవారం పాఠశాలలో ఓజోన్ పొర కాపాడేందుకు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, అత, సలీం, ఇందిరా, దీపిక, వీరన్న, రజిత, భాగ్యలక్ష్మి, విష్ణు, టి.రమేష్, బి.రమేష్, వెంకన్న, సునీల్, అనితరాణి పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఆయా పాఠశాలలలో విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వేణుమాధవ రెడ్డి, కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్ ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, అనిల్ కుమార్, మసూద్, సాంబశివరావు, హత్తిరాం పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు, యువకులు ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జేఎస్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మొబైల్‌తోనే 80శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సైబార్ నేరాలకు మోసపోయినట్లయితే వెంటనే 1930 ఫోన్ నంబర్‌కు, 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బలరాం నాయక్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గూడూరు: యూరియా బస్తాల కోసం వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని దుబ్బగూడెం శివారు జోషితండాకు చెందిన బానోతు లాల్య, ధారవత్ వీరన్న అనే రైతులు మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు.

పిల్లలకు విజ్ఞానాన్ని అందించాలి



గూడూరు: శిక్షణ ఇస్తున్న సీడీపీఓ నీలోఫర్ అజ్మీ

గూడూరు: పోషణ్ బీ పడాయి బీ శిక్షణలో నేర్చుకున్న అంశాలతో అంగన్‌వాడీ పిల్లలకు విజ్ఞానాన్ని అందించాలని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండలంలోని రైతు వేదికలో మంగళవారం ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

చిన్నారుల ఆరోగ్యాలకు భరోసా ఇస్తాం..

తొర్రూరు: చిన్నారుల ఆరోగ్య రక్షణకు ఐసీడీఎస్ ద్వారా భరోసాగా నిలుస్తామని సీడీపీఓ కె. కమలాదేవి అన్నారు. తొర్రూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్‌లో' చిన్నారుల పోషణ, సమగ్ర విద్య' అనే అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సంకీర్తన, సూపర్‌వైజర్లు మల్లీశ్వరీ, గౌసియా, సునీత, శోభ, నాగమణి, కోఆర్డినేటర్ అశోక్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బీసీ ఉద్యోగుల కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

తొర్రూరు: తొర్రూరు ఆర్టీసీ డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం టీజీఎస్‌ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నికకై సమావేశం నిర్వహించారు. వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, రీజియన్ కార్యదర్శి మాదారపు సాంబయ్యల ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గన్నోజు శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా శనిగరం వెంకన్న, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా వర్దెల్లి యాకన్న, చిట్యాల వనజ, ఉపాధ్యక్షులుగా సింగారపు యాకన్న, చింతం రమేష్, ముఖ్య సలహాదారులుగా సుదగాని మల్లిఖార్జున్, ధీకొండ వెంకటయ్య, బండారి వీరస్వామి, ఎంకే రావు ఎన్నికయ్యారు. వీరితో పాటు గ్యారేజీ కార్యదర్శిగా గట్టు భాస్కర్, సంయుక్త కార్యదర్శులుగా రావుల సత్తయ్య, పసుపులేటి నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్వప్న, మేడి రాజు, సహాయ కార్యదర్శిగా ధనుంజయ్, ప్రచార కార్యదర్శిగా మారిపల్లి గోపి, కోశాధికారిగా కమ్మగాని సంపత్, కమిటీ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులు డీఎం పద్మావతిని మర్యాదపూర్వకంగా కలిశారు.

పోలీసుల ఆధ్వర్యంలో ముళ్లచెట్ల తొలగింపు



కేసముద్రం: ముళ్లచెట్లను తొలగిస్తున్న పోలీసులు

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి నుంచి కల్వల వరకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా రోడ్డు మీదకు వచ్చిన చెట్లపొదలు, ముళ్ల చెట్లను, కొమ్మలను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో మంగళవారం తొలగించారు. పలు చోట్ల గుంతలను పూడ్చించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులపూసపల్లి నుంచి ఉత్తర తండా జీపీ పరిధిలోని గుర్రాలగుట్ట తండా వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగాఉన్న చెట్లు, ముళ్లపొదలను మంగళవారం తొలగించారు. రెండో ఎస్సై రవికిరణ్, బ్లూకోల్ట్స్ సిబ్బంది సంపత్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని జగన్నాయకులగూడెం క్రాస్‌రోడ్డు మూలమలుపు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఎస్సై గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో డోజర్‌తో మలుపు వద్ద పెరిగిన ముళ్ల చెట్లను తొలగించారు.

నాన్ టీచింగ్ సిబ్బందికి పనిభారం తగ్గించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కొత్తపల్లి రవి

మరిపెడ రూరల్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, కళాశాలల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బందికి వెట్టిచాకిరి నుంచి పనిభారం తగ్గించాలని యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గిరిపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఎదుట నాన్ టీచింగ్ సిబ్బందిలో కలిసి ఈనెల 22న చలో ఎస్పీడీ కార్యాలయం ముట్టడికి చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు. ముట్టడిని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోతు రాంలాల్, పుల్లమ్మ, లలిత, జ్యోతి, సలీమా, నాగమ్మ, శౌరి పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

గార్ల: గార్ల ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న వర్కర్ల సమ్మె కొనసాగుతుంది. సమ్మెలో వర్కర్లు బి.వీరన్న, సత్యం, నరసింహరావు, వెంకటేశ్వర్లు, బాబూరావు, శోభారాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహాల్లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న కాంటినింజెంట్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెకు ఎమ్మార్పీఎస్ సంఘం మంగళవారం మద్దతు ప్రకటించింది. కార్యక్రమంలో వర్కర్లు సోమన్న, వెంకన్న, కౌసల్య, నాగలక్ష్మీ, రాజు, ఐలయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

కొత్తగూడ: గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు.

సాయుధ పోరుతోనే నిజాం సర్కారు పతనం



మరిపెడ రూరల్: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



కేసముద్రం: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



గార్ల: కొమురయ్యను సన్మానిస్తున్న శ్రీనివాస్



తొర్రూరు రూరల్: అమ్మాపురంలో..



కురవి: నివాళులర్పిస్తున్న నాయకులు

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సీపీఐ, సీపీఎం, సీఐటీయూల ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతోనే నిజాం నిరంకుశ పాలన పతనం అయిందన్నారు. తెలంగాణ గడ్డపై భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్ర జెండా ఎగురవేసి లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర ఉందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

యజమానులు సహకరించాలి

మహబూబాబాద్: మానుకోట పట్టణంలో విచ్చలవిడిగా పశువులు తిరుగుతున్నాయని దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయంలో పశువుల యజమానులు సహకరించాలని మున్సిపల్ కమిషన్ టి.రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత

కురవి: మండలంలోని పలు గ్రామాల్లోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను ఎస్సై గండ్రాతి సతీష్ మంగళవారం మొరంతో పూడ్చించారు. మండలంలోని మొగిలిచర్ల–డోర్నకల్ ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతను, కంచర్లగూడెం వద్ద రహదారిపై గుంతలను ట్రాక్టర్‌లో మొరం తీసుకొచ్చి గుంతలను స్వయంగా ఎస్సై సతీష్ పూడ్చారు.

తహసీల్దార్‌ను కలిసిన జీపీఓలు

పెద్దవంగర: మండలంలోని ఎనమిది క్లస్టర్లకు గ్రామ పాలనాధికారులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

'స్వస్థ నారి–సశక్త్ పరివార్ అభియాన్'పై అవగాహన

మరిపెడ రూరల్: ప్రధాని పుట్టినరోజు పురస్కరించుకుని సెప్టెంబర్ 17న ప్రారంభం కానున్న స్వస్థ నారి– సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందికి డాక్టర్ గుగులోతు రవి మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కమల, మంగమ్మ, కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

సన్మానం

కురవి: మండలంలోని బలపాల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వేల్పుల జ్యోతి ఇటీవల మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. మంగళవారం హెచ్‌ఎం తేలుకుంట్ల సునీత ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం తిరువేంకటాచార్యులు, ఏపీసీ చైర్మన్ చెరుకుపల్లి పద్మ, ఉపాధ్యాయులు మమత, వినోద్‌కుమార్, రామారావు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



బయ్యారం: జిల్లాస్థాయి ఉత్తమ గెజిటెడ్ హెచ్‌ఎంగా అవార్డు పొందిన మండలంలోని ఉప్పలపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావును మంగళవారం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, భాస్‌సింగ్, శంకర్, శ్రీలత, మోహన్, రవిందర్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

డోర్నకల్: స్థానిక జైన్‌భవన్‌లో బుధవారం స్థానిక జైన్‌భవన్‌లో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంగళవారం జైన మహిళా పరిషత్ ప్రతినిధులు తెలిపారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

కొత్తగూడ: హక్కుల సాధన కోసం ఆదివాసీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో మునేష్, జనార్ధన్, యాకయ్య, నాగేశ్వర్‌రావు, సత్యం పాల్గొన్నారు.

నేడు వార్షికోత్సవ సభ

నెహ్రూసెంటర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను సీపీఎం ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని వీఆర్‌ఎన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హాజరవుతున్నారని పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు వైద్యశిబిరం

డోర్నకల్: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు బీజేపీ నాయకులు దేవికాశంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని చాప్లాతండా, ముల్కలపల్లి గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ నాయకులు మంగళవారం తెలిపారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

కేసముద్రం: మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు క్యూలో నిల్చొని, ఓట్లు వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18న ఎస్‌జీఎఫ్‌ఐ ఎంపిక పోటీలు

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో ఈనెల 18న ఎస్‌జీఎఫ్‌ఐ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ కాలేరు యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో ఉదయం 10గంటలకు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలకు టీవీ వితరణ



చిన్నగూడూరు: మండలంలోని మంగోలిగూడెం గ్రామానికి చెందిన లకావత్ రాములు ఎంపీపీఎస్ మంగోలిగూడెం ప్రభుత్వ పాఠశాలకు 55ఇంచుల టీవీని వితరణ చేశాడు. మంగళవారం ఎంఈఓ రవికుమార్ హాజరై టీవీని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం హెచ్‌ఎం సీహెచ్.వీరస్వామి, ఉపాధ్యాయులు టీవీని బహూకరించిన రాములును అభినందించారు.

అక్రమ కేసులు పెట్టిస్తున్నారు..

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ భూములను కాపాడాలని కోరితే అధికార పార్టీ నాయకులు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని మండలంలోని లక్ష్మీపురం(బి) గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు చారి విమల అన్నారు. రూరల్ పోలీసు స్టేషన్ వద్ద విమల మంగళవారం తమ సమస్యను విలేకరులకు వివరించారు. లక్ష్మీపురం(బి) గ్రామంలోని సర్వే నంబర్ 299/14లో సుమారు ఐదెకరాల భూమిని గ్రామంలో అధికార పార్టీ చెందిన కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. అది ప్రభుత్వ భూమి దానిని కబ్జా చేయడం సరికాదని, తన భర్త చారి హరీశ్ అధికారులకు దరఖాస్తులు ఇచ్చినట్లు తెలిపారు. దానిని జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయకులు ఈనెల 14వ తేదీన రూరల్ పోలీసు స్టేషన్‌లో ఓ గిరిజన మహిళతో తన భర్త హరీశ్‌పై అక్రమ కేసును పెట్టించి, బలవంతంగా ఇరికించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

తొర్రూరు: సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని.. ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సాయిలు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో చేపట్టి పోలీసు, మిలటరీ బలగాలను మోహరించి ప్రజలపై దాడులు జరిపారని, అలాంటి రోజును విద్రోహ దినంగానే పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యాకు, మంగీలాల్, శ్రీను, చంద్రు, వెంకన్న, సరిరామ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హమాలీ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరబోయిన మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా సూరబోయిన వీరన్న, ప్రధాన కార్యదర్శిగా రావుల యాకయ్య, సహాయ కార్యదర్శిగా కోడి సంపత్‌లను ఎన్నుకున్నారు.